ANDHRA JYOTI, VIJAYAWADA Regd No H/VJ 37

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

పరముల బలహీనతకు, కళ్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక మబ్బవ్యాధులకు చికిత్స చేయబడును

పెండ్లిముందు-పెండ్లితర్వాతనంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్: 74658

సంప్రతించువేళలు ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones: 74212, 74343

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 215

విజయవాడ, ఫిబ్రవరి 7, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

123023

శ్రీ చిగురుపాటి పిచ్చయ్య మెమోరియల్ త్యాగయ ఆంధ్ర రాష్ట్ర పట ప్రదర్శనములు-ఎడిషన్ లు

విజయవాడ (కృష్ణాజిల్లా) లో

ది 15-3-1974 నుండి విజయవాడ మునిసిపల్ స్టేడియంలో ప్రారంభింత బడును. ఇనుకలో లాగుడు జరలు ఒంటెద్దు, మైనూరు జరలు బంక లాగులు ఎడ్లబండి లాక్వాల్ బాదుర్వాలీ పాలపోటీలు అందాల పోటీలు కంపు ఎగురవేసే నాట్యం పెట్టుకునేవారు ఫిబ్రవరి 20వ తారీఖున మధ్యాహ్నం 3-00 గంటలకు స్టేడియం గ్రౌండులోవున్న మా ఆఫీసులో కలుసుకొనవలెను

ఆహ్వాన సంఘం.

గార్సియా దీవిలో అమెరికా వైమానిక, నౌకా స్థావరం

సూత్రప్రాయంగా అంగీకారం: బ్రిటిష్ హోమ్‌మంత్రి వెల్లడి

లండన్ ఫిబ్రవరి 6—

హిందూమహా సముద్రంలోని డీగోగార్సియా దీవిలో నౌకా, వైమానిక స్థావరాన్ని నెలకొల్పాలన్న అమెరికా ప్రతిపాదనను బ్రిటన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్టు బ్రిటిష్ హోమ్ మంత్రి జులియన్ అమెరీ నిన్న కామన్స్ సభలో ప్రకటించారు.

ఈ ప్రతిపాదనకు సంబంధించి లాంఛనంగా ఒక ఒప్పందం త్వరలో సంతకాలు జరగగలవని కూడా ఆయన చెప్పినట్లు డి పి ఎ వార్తాసంస్థ పేర్కొన్నది.

హిందూ మహాసముద్రంలో సోవియెట్ నౌకాదళం కార్యకలాపాలకు ప్రతిగా పశ్చిమ దేశాలు తగుచర్యలు గైకొనవలసి వున్నదని ఆమెరీ తెలియజేశారు.

హిందూమహాసముద్రంలో తమ ఉద్దేశ్యాల గురించి అమెరికా, బ్రిటన్ లు తరిచు చర్చించ జరపగలవని కూడా ఆమె తెలియచేశారు.

అమెరికా నిర్ణయం

గార్సియా దీవిలో వైమానిక, నౌకాదళ సౌకర్యాలు కల్పించడానికి కొన్ని కోట్ల డాలర్లు ఖర్చుచేయాలని అమెరికా నిర్ణయించినట్టు లండన్‌లో బ్రిటిష్ అధికారులు చెప్పారు.

1974-75 అమెరికా రక్షణ బడ్జెట్‌లో ఇందుకు దాదాపు 217 కోట్ల రూపాయలు కేటాయించవచ్చునని కూడా వీరు తెలియజేశారు.

సూయెజ్ కాల్వను తిరిగి రాకపోకలకు తెరచినప్పుడు మధ్యధరా సముద్రంనుంచి రష్యన్ నౌకలు హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించడం సులభంకాగల దృష్ట్యా గార్సియా దీవిలో నౌకా, వైమానికస్థావరం నెలకొల్పడం అవసరమని అమెరికా అభిప్రాయపడుతున్నది.

అమెరికా తర్కానికి హిందూ మహాసముద్ర ప్రాంతం రాజ్యాలు సరిపడ తెలియజేయవచ్చు. హిందూమహా సముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా ప్రకటించాలని ఇండియా, శ్రీలంక, టాంజానియా, కీన్యాదేశాలు సమితి లోను, సమితి వెలుపల కూడా వాదిస్తున్నాయి.

గార్సియా దీవిని పోలారిస్, స్పీడోస్ జలాంతర్గాములు ఆగడానికి వీలుగా అభివృద్ధి చేయగలరని అనుకుంటున్నారు.

"ఫ్లాగ్‌డే" వారోత్సవాల సందర్భంలో ఆ నిధికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విరాళమిస్తున్నప్పటి దృశ్యం

యు. పి. ఎన్నికలలో హెచ్చుగా బహుముఖపు పోటీలు

లక్నో, ఫిబ్రవరి 6 — ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో ఈ సారి గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువగా బహుముఖ పోటీలు జరుగుతున్నాయి.

ఈ సారి 425 అసెంబ్లీ సీట్లకు 4051 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు 1969లో 2871 మంది పోటీ చేయగా 1967లో 3014 మంది పోటీ చేశారు.

ఈ సారి నాలుగు సీటులకు 8 5 మంది అభ్యర్థులు కాగా అది 1969 లో 6 75. 1967 లో ఎదు.

రాష్ట్రంలో ఎక్కువ నియోజకవర్గాలకు ముఖాముఖి పోటీ జరగనుంటేదు. 1969 లో ఒక నియోజక వర్గంలోను, 1967 లో రెండు నియోజకవర్గాలలోను ముఖాముఖి పోటీ జరిగింది 1967 లో 29 నియోజక వర్గాలలోను, 1969 లో 16 నియోజక వర్గాలలోను త్రిముఖ పోటీ జరుగగా, ఈ సారి రెండు నియోజకవర్గాలలో మాత్రమే త్రిముఖ పోటీ జరుగుతున్నది.

రెండు నియోజకవర్గాలలో 24 మంది చొప్పున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు 1969లో ఒక నియోజకవర్గంలో పోటీచేసిన అభ్యర్థుల గరిష్ఠ సంఖ్య 17 కాగా, 1967లో అది 21.

ఉత్తరప్రదేశ్‌లో నక్సలైట్ కరపత్రాలు

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో పెక్కుచోట్ల నక్సలైట్ కరపత్రాలు తిరిగి కనపడుతున్నాయి.

హిందీలో ప్రచురించిన ఈ కరపత్రాలలో ఎన్నికలను బహిష్కరించవలసింది గాను, దేశంలో ప్రస్తుత పార్లమెంటరీ సంస్థలను రద్దుచేయడానికి ఆయుధాలను చేపట్టవలసిందిగాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిజలింగప్ప విజ్ఞప్తి

ఎన్నికలలో ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఓడించవలసిందిగా సంస్థాకాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరులో ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

పుదుచ్చేరిలో ఎన్నికల సంరంభం

పుదుచ్చేరి, ఫిబ్రవరి 6— పుదుచ్చేరిలో నేటినుంచి వివిధ పార్టీల అగ్రనాయకుల ఎన్నికల పర్యటనలు ప్రారంభమైనాయి.

డి. ఎం. కె. నాయకుడు శ్రీ కరుణానిధి పుదుచ్చేరి పర్యటన నేడు ప్రారంభమైనది. ఎనిమిదిన శేడిన పంస్థా కాంగ్రెసు నాయకుడు ఇళ్ళంపడకు వస్తున్నారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 17వ తేదీన పుదుచ్చేరిలో పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

అన్నా డి. ఎం. కె నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఇప్పటికే ఎన్నికల పర్యటన జరుపుతున్నారు.

ఈ ఎన్నికలలో మొత్తం 108 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో 25 మంది రద్దు అయిన అసెంబ్లీ సభ్యులు.

పోటీ చేస్తున్న 11 మంది మాజీ మంత్రులలో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ వసంత్ మారిశర్, శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డియార్ — వున్నారు.

ఏడి నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ, ఏడి నియోజకవర్గాలలో చతుర్ముఖ పోటీ, మూడు నియోజకవర్గాలలో ఆయిదుగురు చొప్పున పోటీచేస్తున్నారు.

గత మంత్రివర్గంలో ని మంత్రులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో పోటీ తీవ్రంగా వుండగలదని అనుకుంటున్నారు.

నిష్ఫలమైన ప్రభుత్వ పన్నుల విధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—దేశంలో ఏర్పడిన ఆదాయంలో అసమానతల తొలగింపుకు ప్రభుత్వం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పన్నులు విధించిన విధానంవల్ల గణనీయమైన ఫలితం ఏమీ చేకూరలేదని అఖిలభారత పారిశ్రామిక వాణిజ్యమండలుల సమాఖ్య శాఖ అయిన ఆర్థిక వైజ్ఞానిక వ్యవహారాల ఎరిశోధనాసంస్థ అభిప్రాయపడింది

ఆర్థికసంక్షేమం, దేశంలో పన్నుల విధింపు, వ్యయ విధానాలపై ఆ సంస్థ పర్యేక్షరిపింది

"దౌర్జన్య చర్యలకు స్వస్తిచెప్పండి": గుజరాత్ ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి

రుదాలి, ఫిబ్రవరి 6—శాంతి నెలకొన్న తర్వాతమాత్రమే ప్రజల కోర్కెలను పరిశీలించడం సాధ్యమవు. అందువల్ల దౌర్జన్య చర్యలకు స్వస్తిచెప్పాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు గుజరాత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శాంతి నెలకొన్నప్పుడు ప్రజల అభిప్రాయాలను పరిశీలించి వాటికి అనుగుణంగా వ్యవహరించగలమని శ్రీమతి గాంధి నేడిక్కడ ఒక బహిరంగసభలో చెప్పారు.

దౌర్జన్యచర్యలు కొనసాగినంత కాలం ఎట్టి నిర్ణయం గైకొనజాలమని, వత్తిడికి లొంగి నిర్ణయాలు గైకొనడం సాధ్యపడదని ప్రధాని చెప్పారు.

దౌర్జన్యచర్యలు, ఆందోళనల వల్ల ఆహారధాన్యాల ధరలు, నిత్యావసరవస్తువుల ధరలు తగ్గిపోవని కూడా శ్రీమతి గాంధి అన్నారు.

బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ దౌర్జన్య చర్యలకు అరాజకానికి దిగినంత మాత్రాన ప్రజలు తమకు కావలసింది పొందజాలరని అన్నారు.

"ఆహారధాన్యాలను లూటీచేస్తే ఎక్కువ ఆహారధాన్యాలు ఎక్కడి నుంచి వస్తాయి?" అని ప్రధాని ప్రశ్నించారు.

దేశంలో పరిస్థితి కొంత మంది చిత్రిస్తున్నంత అధ్వాన్నంగా లేదని ప్రధాని అన్నారు.

ప్రజలలో క్రమశిక్షణ, సమైక్యత అవసరమని, అని తెలుపుతూ ఎవరువ్య పరిష్కారం కాదని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇవాళ ప్రజలకు అవసరమైనది సమైక్యత, కృతనిశ్చయం, ధైర్యసాహసాలని ప్రధాని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలో ప్రతిపక్షాల పాత్రను విమర్శిస్తూ ప్రజలను సమైక్యపరచడానికి బదులు దౌర్జన్యాన్ని రెచ్చగొట్టడానికి, వారిని పెడత్రోవ పట్టించడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నవని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ఆసియా దేశాల అభివృద్ధి సాధనలో ఇండియా పాత్ర

—ఢిల్లీ సభలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—దేశంలో జటిలమైన సమస్యలను పరిష్కరించుకోవడంలో నిమగ్నమైవున్న ఆసియా దేశాల మధ్య ఆర్థిక సహకారం, అభివృద్ధి పెంపొందించజేయడంలో ఇండియా తన పాత్రను నిర్వహించడానికి కృతనిశ్చయమై వున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఉద్ఘాటించారు.

లక్ష్య సాధనకు సూచనా క్షేత్రం, శక్తికొద్దీ ఇండియా కృషి చేయగలదని ఆయన అన్నారు.

వర్తమాన ఆసియా దేశాల అవసరాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలుచుకోవడానికి ఇండియా సంతోషంగా సమ్మతింపగలదని అన్నారు.

ఆసియాదేశాల పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య ఆయిదవ మహాసభను ప్రారంభిస్తూ ఆయ అన్నారు.

ఆసియా దేశాలలో ఎంటలు తగిపోయి నప్పుడు పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను ఆహారధాన్యాల నిల్వలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ ప్రతిపాదించిన ప్రపంచ నిల్వలకు అనుబంధంగా ఆసియా దేశాలకు నిల్వలను ఏర్పాటుచేయవచ్చునని వివరించారు.

ఢిల్లీ డాక్టర్లతో మంత్రి చరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 డాక్టర్లకు, ఆరోగ్య శాఖ శరణ్‌సింగ్‌కు మధ్య జరిగిన రెండువేల మంది డాక్టర్లు చేస్తున్న సమ్మెకు [illegible] విఫలమైనారు.

నేడు తిరిగి ఒక గంటసేపు చర్చలు జరిగిన తరువాత "ఒప్పందానికి అవకాశం లేదు" అని డాక్టర్ శరణ్‌సింగ్ విలేకరులతో చెప్పాడు.

"మేము పరిష్కారం సాధ్యంకాదు" అని అటూ మంత్రి సమావేశం నుంచి వెళ్ళిపోయినట్లు జూనియర్ డాక్టర్లను సమాఖ్య ప్రతినిధి పేర్కొన్నారు.

భద్రాచలం డివిజన్ ఖమ్మం జిల్లాలో కొనసాగింపు

జిల్లాల ఏర్పాటు బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6—భద్రాచలం డివిజన్‌ను ఖమ్మం జిల్లాలోనే వుంచేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి నిన్న కొనసభలోనే ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు బిల్లుపై కొనసభ ఆమోదించిన విధంగా కొనసభ మండలి కూడా ఆమోదించింది

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక మంత్రి బిల్లును ప్రతిపాదించారు.

బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానం చెబుతూ విజయనగరం ప్రత్యేకజిల్లా చేయాలన్న కోరిక సమంజసమైనదేనని తమ వ్యక్తిగత అభిప్రాయంగా ఆయన చెప్పారు.

తిరుపతి దేవస్థానంపై మునిసిపల్ దావాకొట్టివేత

—సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలోవున్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించే లక్షలాది యాత్రికులు ఉపయోగిస్తున్న తిరుమల—తిరుపతి దేవస్థానంవారు భవనాలపై వచ్చే ఆదాయాన్ని ఆస్తిపన్ను నుంచి మినహాయించాలన్న నిర్ణయాన్ని నేడు సుప్రీంకోర్టు ధ్రువపరచింది.

న్యాయమూర్తులు శ్రీ పి. ఎన్. భగవతి, శ్రీ ఎ. కె. గోస్వామి సభ్యులుగా వున్న డివిజన్ బెంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాయపరచింది. తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ హైకోర్టు తీర్పుపై చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టాన్ని అనుసరించి ఆస్తిపన్ను మినహాయించాలని దేవస్థానం కోరింది. అనుమతితో కాను ఇదివరకే ఆస్తి పన్నుకింద చెల్లించిన 22,306 40 రూపాయలను ముదరా ఇవ్వాలని కూడా దేవస్థానం అభ్యర్థించింది.

దేవస్థానం వాదాన్ని మునిసిపల్ కౌన్సిల్ వ్యతిరేకించింది. పత్రం భవనాలలో క్రింది అంతస్తును మాత్రమే యాత్రికులు ఉపయోగిస్తున్నారని. మిగిలిన భవనాలను ఆఫీసులకు, దుకాణాలకు, వర్క్‌షాపులకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వడం జరుగుతున్నదని మునిసిపల్ కౌన్సిల్ ప్రతివాదం చేసింది.

క్రింకోర్టు మునిసిపల్ కౌన్సిల్ వాదాన్ని ఆమోదించగా, హైకోర్టు దాన్ని తిరస్కరించింది పత్రం భవనాలలో ఆఫీసులు దుకాణాలు, ఇతర వ్యాపారసంస్థలు యాత్రికులు సౌకర్యంకోసం ఏర్పాటైనవేనని హైకోర్టు అభిప్రాయపడింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ గోస్వామి తమ తీర్పును ప్రకటిస్తూ తమ దావాలోని యథార్థాలవల్ల వివాదం ఏమీలేదని. దేవస్థానం పత్రంపై ఆస్తిపన్ను విధించే హక్కు మునిసిపాలిటీకి లేదన్న హైకోర్టు నిర్ణయంతో తాను ఏకీభవిస్తున్నానని తెలిపారు.

ఇండియా వ్యతిరేకత

గార్సియా దీవిలో అమెరికా నౌకా స్థావరానికి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— హిందూమహాసముద్రంలోని డీగోగార్సియా దీవులో అమెరికా పూర్తి నౌకాస్థావరం ఏర్పాటుచేయడానికి ఇంగ్లండ్‌తో జరుపుతున్న ఒప్పందాన్ని ఇండియా పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ్‌సింగ్ చెప్పారు.

ఈ సమస్యను అల్జీర్స్ అలీన దేశాల బ్యూరో సమావేశంలోను విదేశాంగ మంత్రుల సమావేశంలోను తుత్పించగలమని ఆయన ప్రకటించారు

తెలుగు లోకం తరు

"పాలధార పెరిగిందని 5 పైసలకోసం నన్ను నిద్ర లేపుతావేం? నా దగ్గర ఎక్కడ వుందిరా పక్కింట్లోనో ఆ మిర్చి బూర్ దగ్గరో ఎవరినన్నా అడుగు"

కువైట్‌లో జపాన్ ఎంబసీ ఆక్రమణ

గెరిల్లాల షరతుకు జపాన్ అంగీకారం

సింగపూర్‌కు విమానం పంపగలమని టోక్యో ప్రకటన

టోక్యో ఫిబ్రవరి 6— కువైట్‌లో తమ దౌత్య కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్న గెరిల్లాల కోర్కెలను అంగీకరించడానికి తాము అంగీకరించినట్లు జపాన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

గెరిల్లాల కోర్కెలను తమ ప్రభుత్వం ఆమోదించగలదని జపాన్ విదేశాంగమంత్రి ముసాయోషి ఒహిరా ప్రకటించారు.

సింగపూర్‌లో పెట్రోల్ ఇద్దికర్మాగారంపై దాడి చేసిన తమ సహచరులను తీసుకొనివెళ్ళడానికి సింగపూర్‌కు విమానాన్ని పంపాలని జపాన్ "రెడ్ ఆర్మీ" పాలిస్తున్న విమానాన్ని పంపుమన సభ్యులు జపాన్ ప్రభుత్వాన్ని కోరారు.

గెరిల్లాలను తీసుకొని వెళ్ళడానికి సింగపూర్‌కు విమానాన్ని పంపడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఒహిరా ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కువైట్‌లో జపాన్ దౌత్య కార్యాలయాన్ని ఆక్రమించుకొన్న వారికి ఈ విషయం తెలియజేయవలసిందిగా కువైట్ ప్రభుత్వాన్ని ఒహిరా కోరారు.

నాయకులైన కొందరు నేడిక్కడ జపాన్ రాయబార కార్యాలయాన్ని ఆక్రమించుకొన్నారు.

భారత కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 12-30 గంటలకు సాయుధులైన వ్యక్తులు దౌత్యకార్యాలయంపై దాడి జరిపి ఉద్యోగులను కర్ఫ్యూలోకి తీసుకొన్నారు

సాగర్ కుడి కాల్వ వ్యవహారంలో నిందితులపై చర్య

శ్రీ వి. శ్రీకృష్ణ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— పేదభూముల వారికి డీలర్ కాంట్రాక్టు వ్యవహారాలలో సంబంధంవున్న వారిని అందరిని దర్యాప్తు జరిగేవరకు అధికారంలో వుండరాదని అసెంబ్లీలో కమ్యూనిస్టుపక్షం నాయకులు శ్రీ వేమూరి శ్రీకృష్ణ సూచించారు

ఎడమవైపు కాలువలో అవకతవకలను గురించి అసెంబ్లీ ఎదుట నాలుగు గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి అధికారవర్గం నుంచి ఎటి జవాబు లేనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

పోగ మంచు క్రమముకొన్న కారణంగా ఫిబ్రవరి అయిదవ తేదీన దోణాయి నుంచి విశాఖపట్నం వెళ్ళే విమానం మునంగాకంలో దాదాపు అరగంట ఆలస్యంగా దిగినట్టు మద్రాసు వార్త.

అల్లాడి కుప్పుస్వామి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— నాగార్జున సాగర్ కాల్వకింద పేదభూట్టపాలెం డిస్ట్రిబ్యూటరీ కంట్రాక్టు వ్యవహారం దర్యాప్తుకు జస్టిస్ అల్లాడి కుప్పుస్వామిని నియమించారు.

ఈ ఆరోపణల దర్యాప్తుకు కమిషన్‌ను నియమించాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న అసెంబ్లీలో చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

ట్రాన్స్‌ఫార్మర్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— ఒక యువ ఇంజినీర్ నెలకొల్పిన ట్రాన్స్‌ఫార్మర్ ఉత్పత్తి కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ప్రభుత్వోద్యోగాల కొరకు ప్రాకులాడక ఇట్టి పరిశ్రమలను ప్రారంభించాలని ఆయన యువకులకు సూచించారు. దేశంలో అటు పరిశ్రమల అభివృద్ధికి ఎంతో అవకాశం వున్నదని ఆయన పేర్కొన్నారు.

పరకు అధ్యక్షత వహించిన పరిశ్రమల మంత్రి శ్రీ బిసిరెడ్డి దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించవని పక్షంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు.

దేశంలో మొట్టమొదటిసారిగా తమ పరిశ్రమ 500 కిలోవాట్ల అల్యూమినియం ట్రాన్స్‌ఫార్మర్లు తయారుచేస్తున్నదని సంస్థ అధిపతి శ్రీ వి. జె. రమేష్ చెప్పారు.

గూండా చర్యల నివారణకు శ్రద్ధ

ఐ. జి. పి. శ్రీ సలాంఖాన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— కర్నూలు, కడప జిల్లాలలో నాటుబాంబులు కత్తులు, కటార్లు తయారీని అరికట్టడానికి ఒక్కొక్క జిల్లాలో రెండేసి స్పెషల్ పార్టీ వ్యాన్‌లు ఏర్పాటుచేసినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ విలేకరులకు తెలియజేశారు.

రాయలసీమలో ముఖ్యంగా ఆ రెండు జిల్లాలలో ముఠా తగాదాలు అధికంగా జరుగుతూ వుంటాయి. తగాదాలలో నాటుబాంబులు, కత్తులు మొదలైన మారణాయుధాలు విరివిగా వాడడం జరుగుతున్నది.

సంవత్సరం నుంచి శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్స్ అలజడిలేనందుకు సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్, ఖమ్మంజిల్లాలో నక్సలైట్ల చర్యలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు గైకొనడం జరిగిందనియాయన తెలియజేశారు.

విజయవాడలో సహా రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో గూండాల దౌర్జన్యాలను అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు ఆయన తెలియ జేశారు.

జూనియర్ కాలేజీల సమస్యల పరిష్కారం

అధికారులతో చర్చల అనంతరం చర్యలు గైకొనగలమని మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— రాష్ట్రంలోని 22 జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనిశ్చయావస్థ సమస్యల పరిష్కారానికి డిపార్టుమెంటు అధికారులతో సంప్రదించిన తరువాత వత్తిడి చర్యలు గైకొనగలమని విద్యామంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావు నేడు ఒక ప్రతినిధివర్గానికి తెలియజేశారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ సంఘం ప్రతినిధివర్గం నిన్న సాయంత్రం మంత్రిని కలుసుకున్నారు.

జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు, డిగ్రీ కళాశాలల, రెసిడెన్షియల్ స్కూల్స్, టీచర్స్ ట్రేనింగ్ స్కూల్స్, కేంద్ర హయ్యర్ సెకండరీ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌తో సమానస్థితి కల్పించాలని సంఘం అధ్యక్షులు శ్రీ వి వి రామకృష్ణారావు మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు

అహమ్మదాబాద్‌లో వాష్పవాయుప్రయోగం

సూరత్, ఫిబ్రవరి 6 — నాన్ పురా ప్రాంతంలో కర్ఫ్యూను ధిక్కరించి పోలీసులపై రాళ్ళు రువ్విన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు నేడు రెండు రౌండ్ల కాల్పులు జరిపారు.

ఈ కాల్పులలో గాయపడిన ఒకరిని సివిల్ ఆస్పత్రిలో చేర్చారు.

అల్లరిమూక రాళ్ళు రువ్విన సమయంలో డి.ఎస్.పి. శ్రీ నెరువా, ఒక కానిస్టేబుల్ గాయపడ్డారు.

సైన్యం అధీనంలో వున్న అహమ్మదాబాద్‌లో తమపై రాళ్ళు రువ్విన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు వాష్పవాయువు ప్రయోగించారు.

శ్రీ చినభాయి పటేల్ మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ నగరంలోని వివిధ ప్రాంతాలలో 20 మంది స్త్రీలతోసహా 105 మంది నిరాహారదీక్ష జరుపుతున్నారు.

రాజ్‌కోటలో కర్ఫ్యూ

రాజ్‌కోటలో నేటి సాయంత్రం 7-00 గంటల నుంచి రేపు ఉదయం ఆరుగంటల వరకు కర్ఫ్యూ విధించారు.

భావనగర్‌లో కర్ఫ్యూ

భావనగర్‌లో నేటిఉదయం 9-00 గంటల నుంచి తిరిగి కర్ఫ్యూ విధించారు.

గతరాత్రి విధించిన కర్ఫ్యూ నేటి ఉదయం ఆరుగంటలకు సడలించినప్పుడు పోలీసులకు, దౌర్జన్యమూకకు మధ్య ఘర్షణ జరిగింది. అల్లరిమూక నేడు 15 దుకాణాలను లూటీచేశారు.

34మంది విద్యార్థులతో సహా 100 మందిని అరెస్టుచేశారు. సావర్‌కుండ్లా వద్ద నిన్నటి నేటి ఉదయం 8-00 గంటలకు 16 గంటల కర్ఫ్యూ విధించారు.

శ్రీ యు. ఎస్. దేబర్ విజ్ఞప్తి

గుజరాత్‌లో ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా చేయాలని నవోదయ నాయకుడు రవిశంకర్ మహారాజ్ చేసిన విజ్ఞప్తిని కాంగ్రెసుపార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. దేబర్ బలపరచారు.

కేరళ అసెంబ్లీలో 13 ఓట్ల తేడాలో తీర్మానం ఆమోదం

తిరువేంద్రం, ఫిబ్రవరి 6— కేరళ అసెంబ్లీ నేడు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు సమర్పించే తీర్మానాన్ని 69-56 ఓట్ల తేడాలో ఆమోదించింది. ఈ తీర్మానానికి ఎతిరువం ప్రతిపాదించిన సవరణలను సభ తిరస్కరించింది

తెలుగు లోకం తరు



1974 ఫిబ్రవరి 7 గురువారం	1974 ఫిబ్రవరి 8 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బహుళ పాడ్యమి రా॥ 3.13 అశేషః సా॥ 3 05 వర్జ్యం రా॥ 1.24 నుంచి 2.54 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బ॥ విదియ రా॥ 1.05 మఘ ఉ॥ 1.43 వర్జ్యం రా॥ 9.21 నుంచి 10.53 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

గుజరాత్ వ్యవహారం

రోమ్ నగరం తగలబడుతుండగా నీరో చక్రవర్తి ఫిడిల్ వాయిస్తూ ఆనందిస్తున్నాడట నేటి గుజరాత్‌లో కొందరు కాంగ్రెస్ నీరోలు ఇదేపని చేస్తున్నారు

ఒక ప్రక్కన మొత్తం రాష్ట్రంలో ఆహారం కొరతను పురస్కరించుకొని పెద్ద ఎత్తున అల్లర్లు ఆందోళనలు జరుగుతున్నాయి ఇవి సుమారు నెల రోజులుగా జరుగుతున్నాయి అనేక పట్టణాలలో లూటీలు, దహనకాండ, వాటిని అరికట్టడానికి పోలీసుల కాల్పులు దైనందిన సంఘటనలై పోయాయి. అహమ్మదాబాదులో సైన్యం రాకతో కొంత పరిస్థితి అదుపులోనికి వచ్చినట్టు కనిపిస్తున్నా, తక్కినచోట్ల నేటికికూడా అల్లర్లు, కాల్పులు జరిగిపోతూనే వున్నాయి ఎన్నో పట్టణాలలో కర్ఫ్యూ విధించవలసిన పరిస్థితి ఏర్పడింది.

కాగా, మరొకప్రక్క శ్రీ చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గాన్ని తొలగించాలని, రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని, శాసనసభను రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరపాలని కాంగ్రెసు పార్టీలో ఆయన ప్రత్యర్థులు కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. మంత్రివర్గంలో సయోధ్య కొందరు ముఖ్యమంత్రి శ్రీ పటేల్‌కు వ్యతిరేకంగా ప్రచారంచేస్తూ ఆయన తొలగింపుకు ప్రయత్నిస్తున్నారు.

రాష్ట్రంలోని ప్రస్తుతపు అల్లకల్లోలాన్ని, రాష్ట్ర ప్రభుత్వపు నిస్సహాయస్థితిని అవకాశంగా తీసుకుని రాష్ట్రంలో మార్పుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నవంటే దాన్ని అర్థంచేసుకోవచ్చు. కాని, అధికార పక్షంలోనే కొందరు ప్రస్తుత పరిస్థితిని స్వప్రయోజనాలకోసం, ముఖ్యమంత్రిపై పాతకక్షలు తీర్చుకొనడం కోసం వినియోగించుకొనడం ఎంతైనా జుగుప్సాకరవిషయం. నిజానికి, ఈ గడ్డు రోజులలో, మంత్రివర్గం మనుగడకే భంగ మేర్పడనున్న తరుణంలో వారు ముఖ్యమంత్రి పరపన నిలబడి సహకరిస్తూ వుండి వుండవలసింది అది లేకపోగా, పదవీవ్యామోహంతో వారు మంత్రివర్గం మార్పుకు యత్నించడం చాలా శోచనీయం.

కాంగ్రెసువాదుల వైఖరి శోచనీయమైనా, అంతర్గత విభేదాలవల్లనో, సహజ దౌర్బల్యంవల్లనో, మొత్తంపై ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో పరిస్థితిని అదుపులో పెట్టలేకపోతున్నమాట నిజం. శ్రీ చిమన్‌భాయ్ పటేల్ స్థానంలో మరొక ముఖ్యమంత్రి ఎన్నికకు ఏర్పాటుచేసినా, పరిస్థితిలో మార్పు రాగలదని తోచదు. అయినప్పుడు ఇదివరలో యు పి లో రిజర్వు పోలీసుల తిరుగుబాటు తర్వాత చేసినట్టుగా, శాంతి భద్రతలను పరిరక్షించే ప్రప్రథమ కర్తవ్యాన్ని నిర్వహించడానికి రాష్ట్రపతిపాలనను విధించడం ఒక్కటే మార్గాంతరంకావచ్చు. అయితే, ఇందుకు కేంద్రం సుముఖంగా లేదని తెలుస్తున్నది. కొన్ని రాష్ట్రాలలో, ముఖ్యంగా యు. పి. లో రానున్న ఎన్నికలపై ఈ చర్యప్రభావం కాంగ్రెసుకు వ్యతిరేకంగా పుండవచ్చునన్న భయం కేంద్ర ప్రభుత్వానికి వున్నట్టు తోస్తున్నది కాని, ఒక రాష్ట్రానికి రాష్ట్రం నెల రోజులుగా అట్టుడికినట్టు ఉడికిపోతుండగా, ఇట్టి సంకోచాలను పెట్టుకొనడం సమంజసం కాగలదా? గుజరాత్‌లో ప్రస్తుత ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించ లేకపోవడానికి దాని అంతర్గత దౌర్బల్యమే కారణమైతే, రాష్ట్రపతి పాలనవల్ల పరిస్థితి చక్కబడగల అవకాశం వున్నదని భావిస్తే, ఇందుతో నిమిత్తంలేని అన్యు సంకోచ, సందేహాలను పెట్టుకొనకుండా, ఆ విధంగా రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడమే సముచితం ఇందుకు కేంద్రం వెనుకాడరాదు ముఖ్యంగా తక్షణం జరగవలసింది ఆ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఆహారపరిస్థితిని మెరుగుపరచడం

ఆయుధాల పరిమితిపై 19న రెండవదఫా చర్చలు

అమెరికా, రష్యాల అంగీకారం: మార్చిలో కిసింజర్ మాస్కో సందర్శన

వాషింగ్టన్, ఫిబ్రవరి 6 — కీలక ఆయుధాల పరిమితిపై రెండవదఫా చర్చలు 19 వ తేదీన తిరిగి ప్రారంభించాలని అమెరికా, సోవియట్ యూనియన్‌లు నిన్న అంగీకరించాయి.

సోవియట్ దౌత్యకార్యాలయంలో సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోతో దాదాపు 90 నిమిషాలపాటు జరిపిన చర్చలలో ఈ అంగీకారానికి వచ్చినట్లు అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ పత్రికలవారితో చెప్పారు.

ఇది ఇలా వుండగా ప్రెసిడెంట్ నిక్సన్ సోవియట్ యూనియన్ పర్యటనకు తేదీ నిర్ణయంలో కొంత అభివృద్ధి సాధించినట్టు కూడా గ్రోమికో చెప్పారు.

వసంతకాలం ఆఖరులోకాని, వేసవి ఆరంభంలోకాని నిక్సన్ అమెరికా పర్యటనకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది.

అణ్వాయుధాల తయారీపై పరిమితి విధించడాన్ని గురించి రెండు అగ్రరాజ్యాలు చేసిన కృషిని ఫిబ్రవరి 19 వ తేదీన జరిగిన సమావేశంలో పరిశీలిస్తాయి.

ఈ ఒప్పందంపై ప్రెసిడెంట్ నిక్సన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్‌లు సంతకాలు చేయడానికి కృషి జరగగలదని అమెరికావర్గాలు అంటున్నాయి.

వచ్చే నెలలో కిసింజర్ మాస్కో పయనం

సోవియట్ యూనియన్‌లో ప్రెసిడెంట్ నిక్సన్ పర్యటనకు సన్నాహాలు చేయడానికి అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ వచ్చే నెలలో మాస్కో సందర్శించగలరని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

కీలకమైన ఆయుధాల పరిమితిపై 19 వ తేదీన రెండవదఫా చర్చలు ప్రారంభించడానికికూడా కిసింజర్, గ్రోమికోలు అంగీకరించినట్టుకూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కీలక ఆయుధాల పరిమితిలో అభివృద్ధి సాధించడమే తమ అభిమతమని రెండు ప్రభుత్వాలు అంగీకరించినట్టుకూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

రెండు దేశాలమధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలు మెరుగుపరచడానికి కూడా కృషి జరగాలని రెండు దేశాల విదేశాంగ మంత్రులు అంగీకరించారు.

సోవియట్ విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ నిన్న ప్రెసిడెంట్ నిక్సన్, డాక్టర్ కిసింజర్‌లతో రెండుపూట్ల చర్చలు జరిపారు.

వ్యాపార పరంగా, నిర్మాణాత్మకంగా చర్చలు జరిగాయని, ఇవి ప్రయోజనకరమైన చర్చలు అని ఉభయ పక్షాలవారు అభిప్రాయపడ్డారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నిక్సన్‌తో గ్రోమికో చర్చలు

నిన్న వైట్ హౌస్‌లో నిక్సన్, గ్రోమికోలు తూర్పు, యూరోపియన్ దేశాల పరిస్థితుల గురించి, కీలక ఆయుధాల పరిమితిపై అమెరికా-సోవియట్ సంధానాల గురించి చర్చించినట్టు వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ గెరాల్డ్ వారెన్ ప్రకటించారు.

ప్రెజిడెంట్-నిక్సన్ విడిగా చర్చల గురించిగాని నిక్సన్‌తో గ్రోమికో చర్చలు జరిపినట్టు ఆయన తెలియచేశారు.

సోవియట్ యూనియన్‌లో నిక్సన్ ఎప్పుడు పర్యటించేదీ ఆయన తెలియజేయలేదు.

మొయిరంగ వద్ద కాల్పులు

ఇంఫాల్, ఫిబ్రవరి 6— మణిపూర్ పీపుల్స్ పార్టీ అనుయాయులుగా చెప్పబడుతున్న దొరస్వామి ముఠాను చెదరగొట్టడానికి పోలీసులు మొన్న రాత్రి మొయిరంగవద్ద అయిదు రౌండ్లు కాల్పులు జరిపారు.

నలుగురు పోలీసులకు, నలుగురు కాంగ్రెసు కార్యకర్తలకు రాళ్ళ గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది.

శ్రీ కె. సి. పంత్ కారు ధ్వంసం

ఆయన ఎన్నికల సభలకు అంతరాయం

అల్మోరా, ఫిబ్రవరి 6 — ఇక్కడకు సమీపంలోని బాగేశ్వర్‌లో ఒక ఎన్నికల ప్రచార సభవద్ద కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌పై కోపోద్రిక్తులైన ప్రదర్శకులు దాడిచేసి కారు అద్దాలను పగులగొట్టారు.

అల్మోరాహిల్స్‌కు చెందిన శ్రీ పంత్ వచ్చి సభకు గాడులివద్ద ప్రదర్శకులు ఆయనకు నల్లజెండాలు ప్రదర్శించారు. బహిరంగసభలో ప్రసంగించడానికి ఆయనను ప్రజలు అనుమతించలేదు.

అల్మోరాలో విద్యార్థులు ఊరేగింపుజరిపి "పంత్ తిరిగివెళ్ళాలి" అని నినాదాలు చేశారు. ఆయన ప్రసంగించవలసిన సభను రద్దుచేసుకొనవలసి వచ్చింది

అయిదవ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణ పథకాలను అమలుపరచే సమితిని ఇతోధికంగా నిధులను కేటాయించాలని కోరుతూ కేరళ ప్రభుత్వం కేంద్రానికి ఒక వినతి పత్రాన్ని సమర్పించినట్టు తిరువనంతపురం వార్త.

రాష్ట్రాలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తి

షేక్ అబ్దుల్లా సూచన

హైదరాబాద్ ఫిబ్రవరి 6— రాష్ట్రాలు మరింత సమర్థంగా పనిచేయడానికి వీలుగా వాటికి మరింత స్వతంత్ర ప్రతిపత్తి వుండేటట్టు కేంద్ర రాష్ట్ర సంబంధాలను మార్చుచేయాలని జమ్మూ కాశ్మీర్ నాయకుడు షేక్ అబ్దుల్లా నేడిక్కడ సూచించారు

వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, హైదరాబాద్ జిల్లా విభాగం ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో పాల్గొంటూ, కేంద్రంలో హెచ్చు అధికారాలు వుండడంవల్ల రాష్ట్రాలు తమ స్వంత సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా వ్యవహరించలేక పోతున్నాయని ఆయన చెప్పారు.

రాష్ట్రాలకు స్వతంత్ర ప్రతిపత్తి వుంటే పేర్కొటు వాదానికి దారితీస్తుందని అనడం సరికాదని ఆయన చెప్పారు.

కాశ్మీర్ సమస్య గురించి ప్రస్తావించి, రాష్ట్ర ప్రజలలో భయాందోళనలు తొలగించి, భద్రతాభావం కల్పించవలసిన సమస్య తీవ్రమైనదిగా మిగిలిపోతుందని ఆయన అన్నారు.

భారత నాయకులు కాశ్మీర్ ప్రజలకు భద్రత కల్పిస్తామన్న వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం చెందుతున్నారని ఆయన అన్నారు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావించి, గత 25 సంవత్సరాల పై పల్యాలకు దేశం ఇప్పుడు అనుభవిస్తున్నదని ఆయన అన్నారు.

"ప్రభుత్వ అతిథి కాదు"

"షేక్ అబ్దుల్లా ప్రభుత్వ అతిథి కాదని, ముఖ్యమంత్రి నేటి రాత్రి ఆయనకు ఇచ్చే విందు మర్యాదపూర్వకమైనది మాత్రమే నని శాసనమండలిలో ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి చెప్పారు.

అబ్దుల్లాను ప్రభుత్వ అతిథి గృహంలో దిగ్బంధం తీసుకొని తనతో కల్పిస్తున్నారని ఆయన శ్రీ రామారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పొరుగు దేశాలచే ఆయుధ సేకరణ

ఉద్రిక్తతకు దారితీయగలదని ప్రధాని విమర్శ

ఢిల్లీ (యు ఎన్) ఫిబ్రవరి 6— ఇండియా పొరుగు దేశాలు కొన్ని ఆయుధాలను సేకరించడాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమర్శిస్తూ ఇది ఉద్రిక్తతను సృష్టిస్తుందని సంక్షుణ ప్రమాదాన్ని తెచ్చి పడుతుందని హెచ్చరించారు.

అమె నేడిక్కడ పెద్దహెచ్చరికతో పలలో ప్రసంగిస్తూ ఆయుధాలను సేకరిస్తున్న దేశాలు వాటిని ఇండియాపై వినియోగించలోనని చెబుతున్నప్పటికి "ఆ ఆయుధాల సేకరణ కేవలం ఉద్రిక్తత పెరుగుదలకు మాత్రమే తోడ్పడగలదని మనం అనుభవం వల్ల తెలుసుకున్నాము" అని చెప్పారు.

ఇండియా ఇప్పటికి 'విదేశాల మంచి పెక్కు ప్రమాదాలను ఎదుర్కొంటున్నదని అమె అన్నారు. హిందూమహాసముద్రంలో అణ్వాయుధ నౌకల ఉనికిని గురించి కూడా అమె ప్రస్తావించారు.

వర్తమాన దేశాల సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రపంచంలో ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి వర్తమాన దేశాలు సమైక్యంగా వుండాలని అమె అన్నారు.

ప్రస్తుత పరిస్థితి పెక్కు దేశాలకు ఇండియా తన ఎగుమతులను పెంచుకొనడానికి అవకాశం కల్పించినదని అమె అన్నారు. ఇండియా ఉత్పత్తి చేస్తున్న వస్తువులు పెక్కు దేశాలకు అవసరమని, ఆ దేశాలకు ఈ వస్తువులను ఎగుమతిచేసి, మనకు అవసరమైన వాటిని దిగుమతి చేసుకొనవచ్చునని శ్రీమతి గాంధి చెప్పారు.

పడవ మునిగి 12 మంది మరణం

కేరళలో దుర్ఘటన

కొట్టాయం, ఫిబ్రవరి 6— ఇడుక్కి జిల్లా పొన్ముడి డామ్‌వద్ద ఒక పడవ బోల్తాపడగా 12 మంది మునిగిపోయారని, 19 మంది జాడ తెలియడంలేదని తెలుస్తున్నది.

మునిగిపోయినవారిలో నలుగురు పిల్లలు కూడా వున్నారు.

పడవలో మొత్తం 35 మంది వున్నారని తెలుస్తున్నది. 12 మంది శవాలు బయటకు తీశారు.

ప్రమాదం కారణాలు తెలియలేదు.

పటేల్‌కు కేంద్రంమద్దతు

గుజరాత్ నాయకత్వంలో మార్పు వుండకపోవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5— ప్రస్తుతానికి గుజరాత్‌లో ఏ విధంగాను నాయకత్వం మార్చుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం యోచించడంలేదని, శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ప్రధాన్యానికి పూర్తిమద్దతు నిస్తుందని తెలుస్తున్నది.

గుజరాత్ పరిస్థితిపై రెండు రోజులుగా జరుగుతున్న చర్చలకు ఇది ఫలితం.

రాష్ట్రంలో పరిస్థితి అదుపుచేయడానికి ప్రధాని తమకు పూర్తి మద్దతు ప్రకటించారని శ్రీ పటేల్ నేడు ప్రకటించారు.

మంత్రివర్గం సి. పి. పి ల పునర్వ్యవస్థీకరణ కూడా వుండకపోవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్రపతి పాలన విధింపు మాదనకు కూడా కేంద్ర నాయకులు వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

బెంగాల్ పట్టణంలో పోలీసు కాల్పులు

ఇరువురికి గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 5— మహేశ్వర్ల ప్రాంతంలోని బాటా నగర్‌వద్ద అల్లరిమూకలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులలో ఇరువురికి గాయాలు తగిలినవి.

అయితే, అరుగురికి బుల్లెట్ గాయాలు తగిలినట్టు కమ్యూనిస్టుపార్టి పేర్కొన్నది.

"నౌకా దళాలను పటిష్ఠం చేసుకోవాలి"

శ్రీ స్వర్ణసింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 — విదేశాలను హిందూమహాసముద్రానికి దూరంగావుంచే విధంగా ఇండియాలోపల హిందూమహాసముద్రం దేశాలు తమ నౌకాబలాన్ని పటిష్ఠం చేసుకోవాలని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ పేర్కొన్నారు.

"రాండి టేబుల్" అనే వారపత్రిక వార్షిక సంచికలో ఆయన ఒక వ్యాసం వ్రాస్తూ 1962 తర్వాత నౌకాదళాన్ని పటిష్ఠం చేయడానికి భారత ప్రభుత్వం చాలా శ్రద్ధచేసినదని తెలియజేశారు

హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతిని పటిష్ఠం చేయడానికే భారత నౌకాదళాన్ని వినియోగిస్తామని, మరొక దేశానికి ముప్పుగా వినియోగించబోమని ఆయన అన్నారు.

గార్షియా దీవిలో నౌకా, వైమానిక సావరం నెలకొల్పాలన్న అమెరికా ప్రతిపాదన గురించి శ్రీ స్వర్ణసింగ్ ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు కాని, హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళం ఉనికి గురించి ప్రస్తావించారు.

అమెరికాతో ఇండియా సంబంధాలు

అమెరికాతో ఇండియా సంబంధాలు ఇప్పుడు మెరుగుపడినవని, సమానత్వం, పరస్పరం ఇచ్చుపుచ్చుకొనే ప్రాతిపదికపై ఈ సంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి ఇండియా అయా కులు కృషిచేయగలదని శ్రీ స్వర్ణసింగ్ పేర్కొన్నారు.

ఉపఖండంలో పరిస్థితి

కాశ్మీర్ ఉపఖండంలో పరిస్థితి గురించి ఆయన ప్రస్తావిస్తూ ఉపఖండంలో సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి ఇంకా కృషి జరగవలసి వున్నదని అన్నారు.

బంగ్లాదేశ్ రాజ్యాన్ని గుర్తించడానికి పాకిస్తాన్ ఇప్పటికీ నిరాకరించడం, ఉపఖండంలో సాధారణ సంబంధాలు నెలకొనడానికి అవరోధంగా వున్నదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

భూటాన్ మంత్రులతో శ్రీ స్వర్ణ సింగ్ చర్చలు

థింపూ (భూటాన్), ఫిబ్రవరి 6— భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడి భూటాన్ మంత్రులతో 60 నిమిషాలపాటు చర్చలు జరిపారు

భూటాన్ అభివృద్ధి గురించి శ్రీ స్వర్ణసింగ్ తెలుసుకొన్నారు.

న్యూస్‌ప్రింట్ కొరత: కొన్ని కారణాలు

ప్రస్తుతం న్యూస్ ప్రింట్ కొరత ప్రపంచం మొత్తంలో ఏర్పడింది. ఈ పరిస్థితి వచ్చే రెండు సంవత్సరాలలో కూడా మారుపడేటట్లు లేదు.

అయితే, ఈ న్యూస్ ప్రింట్‌కు అంత ప్రధానమైన పదార్థం ఎరిగిలేంతకపోవడం ప్రపంచాన్ని తప్పదనే కాగలదు. ఎందువల్లనంటే, ప్రధాన ప్రచారసాధనాలైన పత్రికలు ఏ మాత్రం పురోగతికైనా అత్యవసరమైనవి

ధరల పెరుగుదల, న్యూస్ ప్రింట్ కొరత-ఇవి ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడినవే. వాటికి కారణాలు చాలా వున్నాయి. ఇటీవల అమెరికాలోనే వాటర్‌గేట్ వ్యవహారం వార్తలను ప్రచురించడానికి అమెరికన్ పత్రికలకు 13 శాతం న్యూస్‌ప్రింట్ అధికంగా కావలసివచ్చింది.

అలాగే ప్రపంచంలో ధరలు కూడా ప్రతి మూడు సంవత్సరాలకు 30 శాతం చొప్పున పెరిగిపోతున్నాయి. అమెరికాలో కావలసిన న్యూస్‌ప్రింట్ ఇండియా అవసరాలకంటె 60 రెట్లింపులు అధికం.

భారతదేశానికి కావలసిన న్యూస్‌ప్రింట్‌లో 30 శాతం విదేశాలనుంచి దిగుమతి కావలసివుంది. దాని అదిక సాలీనా సుమారు 25 కోట్ల రూపాయలు. మన అవసరాలను 30 శాతం తగ్గించుకున్నా, ఇది తప్పదంటేలేదు మనకు కావలసిన న్యూస్‌ప్రింట్‌ను రష్యా, స్కాండినేవియన్ దేశాలు, కెనడాలు సమకూర్చేస్తున్నాయి. ఇది దాదాపు 60 శాతం సమకూర్చేస్తుండగా, వీటిలో కెనడా ఒక్కటే 48 శాతం అందిస్తున్నది.

ఒకప్రక్క ఇండియాలో అవసరాలు పెరుగుతుండగా, కెనడా న్యూస్‌ప్రింట్ అమెరికాకు యూరపియన్ మార్కెట్టుకు హెచ్చుగా తరలసాగింది. మన స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వత్తిడిలో ఈ దేశాలతో కంట్రాక్టులు చేసుకొనలేకపోవడంతో ఇలా జరిగింది.

1974వ సంవత్సరానికి అంతర్జాతీయ న్యూస్ ప్రింట్ మార్కెట్టు "బుక్" అయిపోయింది. కాగా, ఇప్పుడు వున్న కంట్రాక్టుల ప్రకారం భారతదేశానికి ఈ సంవత్సరం 139 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ విదేశాలనుంచి వస్తుంది (దీనిలో రష్యానుంచి 37 వేల టన్నులు, కెనడా నుంచి 23 వేల టన్నులు, బంగ్లాదేశ్, చెకోస్లొవాకియాల నుంచి 10 వేల టన్నులు). పోతే, మనదేశంలో 40 వేల టన్నులు ఉత్పత్తి అవుతుంది. అంటే మొత్తం 179 వేల టన్నులు. కాగా, 70వేల టన్నుల లోటు, అంటే మొత్తం అవసరాలలో 28 శాతం లోటు మిగిలిపోతుంది.

ఇంతా భారతీయ వార్తా పత్రికా పరిశ్రమకు చాలా హానికరమైనపరిస్థితి. నూడుమంది జనాభాకు 10 వార్తాపత్రికలు అమ్ముడుపోవాలని ప్రపంచ విజ్ఞాన సమితి విపాళను చేస్తున్నది. కాని, ఇప్పుడు ఇండియాలో నూరు మందికి 1.6 వార్తా పత్రికలే అమ్ముడు పోతున్నాయి. ఈ న్యూస్ ప్రింట్ పంపకం ఇలాగే వుంటే, ఈ రేటు ఇంకా పడిపోతుంది. అమెరికాలో ఈ అంకె 33.7, స్వీడన్‌లో 51 కి వుంది. ఇక తలసరి న్యూస్‌ప్రింట్ వాడకం ఇండియాలో 0.4 కిలో గ్రాములు వుంటే, అమెరికాలో 43.6 కిలో గ్రాములు వుంది.

దేశంలోని వనరులన్నింటిని ఉపయోగిస్తుంటే, 1980 నాటికి ఇండియా సాలీనా 470 వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తిచేసే ఈ రంగంలో స్వయంపోషకత్వాన్ని సాధించవచ్చునని ప్రెస్ కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది

క్రిందటి సంవత్సరం నిపా మిల్స్ 40 వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తి చేశాయి. కాని, సమస్య విలువగించింది 220 వేల టన్నులు. పోతే, మన దేశంలో ఉత్పత్తి అవుతున్న న్యూస్‌ప్రింట్ మన అవసరాలకు ఎంతమాత్రం చాలదు. కాబట్టి, ఉత్పత్తిని బాగా పెంచుదుంటేకాని మనం ఈ సంక్షోభంనుంచి తప్పించుకోలేము.

—శ్రీ రాజేంద్రకుమార్.

గరివిడి అల్లాయ్ సంస్థ బకాయిల రద్దు ఆరోపణలపై దర్యాప్తు

అసెంబ్లీ స్పీకర్‌చే కమిటి ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5— శ్రీకాకుళంజిల్లా గరివిడి ఫెర్రో అల్లాయ్ కార్పొరేషన్‌కు విద్యుచ్ఛక్తిబకాయిలు రద్దుచేసినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుకు శాసనసభ కమిటీని స్పీకర్ శ్రీ ఏ. రంగారెడ్డి ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి పాలన కాలంలో ఈ కార్పొరేషన్ పట్ల సమీపాలించామనబడింపని విద్యుత్తుకి బోర్డుకు గల 2.16 కోట్ల రూపాయల బకాయిలు రద్దు చేయడం జరిగిందని ఫిబ్రవరి రెండవ తేదీ వరలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించిన సంగతి తెలిసినదే

ఇప్పుడు ప్రకటించిన కమిటికి మాజీ ఇరిగేషన్ మంత్రి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు శ్రీ వి. శ్రీకృష్ణ, నరసింగరావు, కె. ప్రభాకరరావు, భూపతి సభ్యులుగా వుంటారు.

కర్నూలు జిల్లా గ్రామంలో బాంబు పేలి బాలిక మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6— కర్నూలుజిల్లా నాజువల్లి గ్రామంలో గత ఆదివారం నాడు ఒక బాంబు పేలి తొమ్మిది సంవత్సరాల బాలిక మరణించింది

పొలంలో లక్ష్మీదేవి అనే బాలిక ఆడుకుంటూ వుండగా ఒక బంతి వంటి వస్తువు తగిలించింది అమె దానితో ఆడుకుంటూవుండగా పేలినట్టు, తీవ్రమైన గాయాలు తగిలి బాలిక అస్వస్థతకి వీళ్ళారిలో మరణించినట్టు పోలీస్ సమాచారం వల్ల తెలుస్తున్నది.

సర్పంచ్‌చే గిరిజన బాలుని కాల్చివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 6— అనంతపురం జిల్లా కొంగనపల్లి గ్రామంలో గత ఆదివారంనాడు సర్పంచ్ ఒక గిరిజన బాలుని కాల్చి చంపినట్లు ఆలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

16 మంది గిరిజనులు ఏడుల పండుగ సందర్భంగా సర్పంచ్ ఇంటిముందు దోలు మోగిస్తూవుండగా సర్పంచ్ శ్రీ హమ్మిరెడ్డి అభ్యంతరం తెలిపాడని. దేవుని ప్రార్థిస్తున్నామని, అడుచేస్తువలదని గిరిజనులు విజ్ఞప్తిచేశారని, అయినా ఆయన కాల్పులుజరిపి చంపి పోలీసుల సమాచారం వల్ల తెలుస్తున్నది.

గుజరాత్ పట్టణాలలో కాల్పులు: పెక్కుచోట్ల కర్ఫ్యూ

అహ్మదాబాద్, ఫిబ్రవరి 5— గుజరాత్ రాష్ట్రంలో మరొకసారి దరల వ్యతిరేక ప్రదర్శనలు ముమ్మరంగా ప్రారంభం కావడంతో నేడు మొత్తం ఆరు పట్టణాలలో పోలీసులు కాల్పులు జరిపారు.

మెహసానా జిల్లా విడ్‌నగర్ పట్టణంలో జరిగిన కాల్పులలో ఒకరికి గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది.

ప్రదర్శనలలో విద్యార్థులు హెచ్చుగా పాల్గొంటున్నట్టు తెలుస్తున్నది. దరలను అరికట్టాలని, చిమన్‌భాయ్ పటేల్ ప్రభుత్వాన్ని తొలగించాలని వీరు కోరుతున్నారు.

